వెయిట్ లిఫ్టింగ్‌లో అజయ్‌బాబుకు బంగారు పతకం

ప్రజాశక్తి-నెల్లిమర్ల

కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కొండ వెలగాడకు చెందిన వల్లూరు అజయ్‌బాబు బంగారు పతకం సాధించాడు. గురువారం అహ్మదాబాద్‌లో ఈనెల 23నుంచి 30వరకు జరుగుతున్న సీనియర్ కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అజయ్ బాబు 79కిలోల కేటగిరిలో స్నాచ్ 152,క్లీన్ జర్క్ 183, మొత్తం 335కిలోల బరువెత్తి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను కోచ్ చల్లా రాము, పలువురు అభినందించారు.

బంగారు పతకంతో అజయ్‌బాబు

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ...

స్మార్ట్ మీటర్లు, విద్యుత్తు భారాలపై పోరాడుతాం

వామపక్షాలు ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

'విద్యుత్ ఉద్యమ అమర వీరులారా! ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు. మీ త్యాగాలను వృథా కానివ్వబోం. మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ - ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం' అంటూ వామపక్షాల నాయకులు, కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రతిజ్ఞ చేశారు. విద్యుత్తు పోరాటంలో ప్రాణాలర్పించిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు జోహార్లు అర్పించారు.

విజయనగరంలోని కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యాన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు బెహరా శంకరరావు మాట్లాడారు. విద్యుత్ పోరాటంలో మరణించిన అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ఛార్జీలకు, స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. నాడు విద్యుత్ పోరాటం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలపై బాదుడే బాదుడు అని చెప్పి ప్రచారం చేసిన కూటమి నాయకులు ఎన్నికల్లో లబ్ధి పొందిన తర్వాత అవే విద్యుత్ భారాలు వేసి ప్రజలను మోసగించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు పెడుతూ ఛార్జీలు పెంచుతున్నారని తెలిపారు. మరోవైపు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగుల పెన్షన్లు తొలగింపు, రేషన్ కార్డుల కుదింపు వంటి చర్యలు చేపడుతున్నారన్నారు. ఉపాధి లేకపోగా, నిత్యావసరం వసువులు ధరలు పెరుగుతున్నాయన్నారు. విద్యుత్ భారాలకు, స్మార్ట్‌మీటర్లకు అధిక ధరలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు, టివి రమణ, జిల్లా కమిటీ సభ్యులు రమణమ్మ, జగన్, వెంకటేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, జిల్లా నాయకులు రంగరాజు, పురం అప్పారావు, రమణమ్మ, సిపిఐఎం. ఎల్ లిబరేషన్ నాయకులు మద్ది. అప్పలరాజు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు

బొబ్బిలిలో ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

విద్యుత్ భారాలను తగ్గించాలి

బొబ్బిలి : ప్రజలపై వేసిన విద్యుత్ భారాలు తగ్గించాలని సిపిఎం పట్టణ నాయకులు బి.యుగంధర్ డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పట్టణంలోని పాకివీధిలో ప్రతిజ్ఞ చేసి బషీరాబాగ్ విద్యుత్ అమర వీరులకు ని సిపిఎం నాయకులు ఏడుకొండలు, సభ్యులు పాల్గొన్నారు.

గజపతినగరం : గజపతినగరంలోని జయంతి, బంగారమ్మపేటలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.లక్ష్మి ఆధ్వర్యాన విద్యుత్తు పోరాట అమర వీరులకు నివాళులర్పించారు. అనంతరం విద్యుత్తు భారాలు, స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. నాయకులు టి.కృష్ణ, బి.గోవింద, పి.రాము, ఎస్.మంగ, శ్రీను, సింహాద్రి లక్ష్మణరావు, కె.రాము, కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

గరివిడి: విద్యుత్ అమరవీరుల పోరాటం కొనసాగిస్తామని సిఐటియు నాయకులు ఎ.గౌరి నాయుడు, జె.విశ్వనాదరాజు అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులు అర్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రజలపై స్మార్ట్ మీటరు పేరిట భారం మోపాలని చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో గంట్యాడ అప్పలరాజు, ఉత్తరావల్లి ప్రకాష్, ఓషన్ మూర్తి, బి.జగదీష్, సిహెచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

మెంటాడ: సిపిఎం ఆధ్వర్యంలో లోతుగెడ్డ గ్రామంలో అదాని స్మార్ట్ మీటర్లకు, విద్యుత్తు భారాలకు వ్యతిరేకంగా పోరాడుతామని సిపిఎం నాయకులు రాకోటి రాములు ఆధ్వర్యాన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

- విచ్చలవిడిగా బెల్టుషాపులు
- అధిక లాభాల కోసం యజమానుల దురాశ
- బెల్టుషాపులకు వారే సరఫరా
- రూ.99 మద్యం బాటిళ్లను ఆపేసి ఇతర బ్రాండ్ల విక్రయం
- బాటిళ్లపై రూ.20 అదనం
- నిద్రావస్థలో ఎక్సైజ్ అధికారులు

మద్యం అమ్మకాలకు అడ్డదారులు

ప్రజాశక్తి - గజపతినగరం

గ్రామాల్లో ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతోంది. నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్నాయి. ప్రధానంగా గజపతినగరం మండలంలో ఒక్కో గ్రామంలో ఆరేడు బెల్టుషాపులు వెలిశాయి. మరోవైపు మద్యం షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు చెబుతున్నారు. ఇవన్నీ తెలిసినా ఎక్సైజ్‌శాఖ నిద్ర నటిస్తోంది.

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు పుట్టుకొస్తున్నా ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక్కో బాటిల్ వైన్, బీరు బాటిళ్లపై అదనంగా వసూలు చేస్తున్నా అడిగే నాధుడు లేడు. ఇది చాలదన్నట్లు ఎక్సైజ్‌శాఖ నూతన పాలసీ అమలు చేసి ఏడాది గడుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో బెల్టు షాపుల ఏర్పాటుకు ఇప్పటికే వేలం పాటలు వేసిన బాటలో మరికొన్ని గ్రామాలు వేలంపాటలకు సిద్ధమవుతున్నాయి. పిడీశీలలో రూ.60 వేలకు, కాలంరాజుపేటలో రూ.2లక్షలకు, సీతారాంపురంలో రూ.2లక్షలు పైగా పలువురు వేలం పాట పాడుకొని బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. గ్రామాల్లో జరిగే గ్రామ దేవత పండగల నిర్వహణ కోసం గ్రామపెద్దలు పంచాయతీ నిధులు సమకూర్చు కునేందుకు బెల్టు దుకాణాలే సరైన మార్గమని భావించి వేలం పాటలు నిర్వహిస్తున్నారు. మండలంలో ఉన్న ఐదు మద్యం షాపులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దందా నిర్వహిస్తున్నాయని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. మద్యం షాపులు ఉండే ప్రాంతాలను కలుపుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆ ఒక్కషాపులో మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని నిబంధన విధించారట! సరుకును మద్యం షాపు నుంచి బెల్టు షాపులకు రవాణా చేయడం నుంచి అమ్మకాల వరకు పూర్తి బాధ్యత తీసుకొని, ఎక్సైజ్ శాఖ అధికారులను గుప్పట్లో పెట్టుకొని మద్యం దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అతి తక్కువ సమయంలో అధిక లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతోనే గ్రామాల్లో బెల్ట్ షాపులతో పాటు, మద్యం దుకాణాల వద్దే అక్రమంగా కిరాణా, ఫాస్ట్ ఫుడ్ దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో ఒక్కటే బెల్ట్‌షాపు ఉండాలని, ఇతర బ్రాందీ షాపులవారు ఆ గ్రామాలకు మద్యం సరఫరా చేయకూడదని సిండికేట్‌లో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. దీనికి తోడు ప్రభుత్వమే మద్యం వ్యాపారం ద్వారా అధిక సొమ్ము అర్జించాలనే ఉద్దేశంతో నూతన పాలసీలో కొత్తగా పర్మిట్ రూములకు అనుమతి ఇచ్చింది. దీంతో ఇక మీదట మద్యం దుకాణాల వ్యాపారం మూడుక్వార్టర్లు.. ఆరు బీర్లుగా కొనసాగనుంది. ఇదిలా ఉండగా, మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపొందుకోవడంతో తమ భర్తలకు వచ్చిన కూలి డబ్బులు బెల్టు షాపులకే సరిపోతున్నాయని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 99 విలువ చేసే 180 ఎంఎల్ బాటిల్స్ నూతన పాలసీలో తీసుకువచ్చినప్పటికీ కొంతమంది మద్యం దుకాణాల యజమానులు అధిక లాభాలు సంపాదించాలనే దురాశతో కొన్ని బ్రాండ్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకొని చీప్ లిక్కర్ రూ.99 అందుబాటులో లేకుండా చేస్తూ, ఒకే రకమైన బ్రాండ్స్ సేల్స్ చేస్తూ మద్యం కంపెనీల ప్రతినిధులు ఇచ్చే కాసుల కోసం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మందుబాబులు అంటున్నారు. డిసి స్క్వాడ్, ఎసి స్క్వాడ్, ఇఎస్ స్క్వాడ్, ఎన్ ఫోర్స్ మెంట్, ఎక్సైజ్ శాఖ, పోలీస్ సిబ్బంది అంటూ పలురకాల అధికారిక టీమ్‌లు ఉన్నప్పటికీ మద్యం దుకాణాలపై సరైన పర్యవేక్షణ లేదని బహిరంగంగానే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులను నియంత్రించాలని మహిళలు కోరుతున్నారు.

ఎక్కడా బెల్టుషాపులు లేవు

మండలంలో ఎక్కడా బెల్టుషాపులు ఉన్నట్లు నా దృష్టిలో లేదు. ఏ గ్రామంలోనైనా బెల్టుషాపులు ఉన్నట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం.

ఎక్సైజ్‌శాఖ సిఐ జనార్ధన్
గజపతినగరం

సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన ఉపాధ్యాయ అభ్యర్థులు

ఉపాధ్యాయ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఇటీవల వెల్లడైన డిఎస్‌సి ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన గురువారం ప్రారంభమైంది. మోదవలస వద్దగల ఓ ప్రైవేటు పాఠశాలలో సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు చేపట్టారు. ఉదయం 9 గంటలకే అభ్యర్థులు పాఠశాల వద్దకు చేరుకున్నారు. ముందుగా చెక్ లిస్టులు తీసుకొని దాని ఆధారంగా అభ్యర్థులు సర్టిఫికెట్లు సిద్ధం చేసుకున్నారు. అనంతరం 10.30 గంటలు తర్వాత చెక్ లిస్టు ఆధారంగా అభ్యర్థులు సర్టిఫికెట్లు పరిశీలన చేపట్టారు. ఎంపికైన అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యులు రావడంతో పాఠశాల ప్రాంగనం సందడిగా మారింది. గురువారం, శుక్రవారం అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన జరగనుందని డిఇఒ మాణిక్యం నాయుడు తెలిపారు.

పారా జాతీయ స్థాయి పోటీలకు పయనం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ వేదికగా ఈనెల 29 నుండి 31 వరకు జరుగబోయే 15వ పారా జూనియర్, సబ్ జూనియర్స్ జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఉమ్మడి విజయనగరం జిల్లా నుండి పారా క్రీడాకారులు బయల్దేరి వెళ్లారు. వీరందరికి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో ఉమ్మడి విజయనగరం జిల్లా నుండి 13 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. గతం కంటే ఈసారి దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరవుతున్నారని, జాతీయ స్థాయి పోటీలలోనూ బాగా రాణించి క్రీడల్లో జిల్లా కీర్తి, ప్రతిష్టలు మరింతగా పెంచాలని అన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ ఒకటో తేదీ వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులు కళాశాలకు వచ్చి సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె.రేఖ తెలిపారు. డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, జువాలజీ, మ్యాథమెటిక్స్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటిక్స్, బికాం గ్రూపులు ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో పాటు క్రీడలకు ప్రోత్సాహం, ఎన్.ఎస్.ఎస్.యూనిట్లు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

బాల్య వివాహాలు నేరం

ప్రజాశక్తి-విజయనగరంకోట

బాల్య వివాహాలు చేయడం నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ తెలిపారు. గురువారం బాబామెట్టలోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 18ఏళ్ల లోపు బాల బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అందుకు రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటాయని తెలిపారు. అనేక కారణాలవల్ల చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు చేయటం సరైనది కాదన్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ 1098 కు లేదా జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1 5 1 0 0 కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు నివారణ చట్టం గురించి కూడా వివరించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ దిలీప్ మోడీ, బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఝాన్సీ లక్ష్మి, బాలికలు పాల్గొన్నారు.

రోగులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

అదనంగా వసూలు చేస్తే చర్యలు
ఎన్‌టిఆర్ వైద్యసేవ సమీక్షలో కలెక్టర్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఎన్‌టిఆర్ వైద్య సేవ కింద వైద్యం పొందుతున్న రోగులకు ఇబ్బంది కలిగించే పరిస్థితి వస్తే సంబంధిత ఆసుపత్రిపై చర్యలు తప్పవని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. రోగి అడ్మిషన్ కాలం లో చెల్లించిన మొత్తాన్ని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే రోజునే తిరిగి చెల్లించాలని సూచించారు. అదనంగా వసూలు చేసినట్లు రుజువైతే ఆసుపత్రుల గుర్తింపును రద్దు చేస్తామన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో ఎన్‌టిఆర్ వైద్య సేవ సేవలపై సమీక్షించారు. సాంకేతిక పరమైన సమస్యలు ఉంటే ఆసుపత్రుల వారే బాధ్యత తీసుకోవాలని, రోగులపై నెట్టకూడదని అన్నారు. ఏయే ఆసుపత్రులపై ఫిర్యాదులు అందింది పరిశీలించారు. అత్యధికంగా తిరుమల మెడికోవర్‌పై 28, మిమ్స్‌పై 12, సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై 9 ఫిర్యాదులు అందినందున, వీటిపై కేసుల వారీగా విచారణచేసి నివేదిక అందించాలని డిఎంహెచ్‌ఒకు ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ జీవన రాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మ శ్రీ రాణి, ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ సాయి రామ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర బిఆర్ అంబేద్కర్

సెప్టెంబరు నాటికి సంక్షేమ హాస్టళ్లకు మరుగుదొడ్లు

విజయనగరంటౌన్ : జిల్లాలోని అన్ని రకాల సంక్షేమ వసతి గృహాల్లోను సెప్టెంబరు నాటికి మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో తమ ఛాంబర్‌లో గురువారం సమావేశమై, హాస్టళ్లలోని మరుగుదొడ్ల సౌకర్యంపై సమీక్షించారు. అక్కడి వసతులను, ప్రతిపాదనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా హాస్టళ్లకు మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 15 సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వీటిలో 11 హాస్టళ్ళ గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయని, వీటిని ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా నిర్మిస్తామని, పట్టణ ప్రాంతంలో ఉన్న మిగిలిన నాలుగు హాస్టళ్లను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించాలని ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ పరిధిలో 39 హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వారం రోజుల్లో వీటి నిర్మాణాన్ని ప్రారంభించి, సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటనే కాంట్రాక్టర్లను గుర్తించి పనులను అప్పగించాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని 149 హాస్టళ్లలో ఎన్నిచోట్ల మరుగుదొడ్లు అవసరం ఉన్నాయో గుర్తించి, అక్కడి వెసులుబాటును బట్టి వెంటనే వాటికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ కవిత, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారిణి అన్నపూర్ణ, బిసి సంక్షేమ శాఖాధికారిణి జ్యోతిశ్రీ, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - గజపతినగరం రూరల్

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గజపతినగరంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు చేపట్టారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ బి.సింహాచలం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఐ సింహాచలం మాట్లాడుతూ... పట్టణంలో ఉన్న శ్రీ సత్య ట్రేడర్స్, శివశక్తి అగ్రో కెమికల్స్, మన గ్రోమోర్, పిఎసిఎస్ ఎరువుల దుకాణాలతో పాటు గజపతినగరం 1, గంగచోళ్ళ పెంట రైతు సేవా కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. గోడౌన్ లో స్టాక్, రిజిస్టర్లో స్టాక్, ఇపిఒఎస్ మిషన్స్‌లో స్టాక్, బిల్ బుక్స్ లో స్టాక్ పరిశీలించగా ఎటువంటి వ్యత్యాసాలు లేవని తెలిపారు. శివశక్తి ఆగ్రో కెమికల్స్ దుకాణ యజమానిపై వచ్చిన ఫిర్యాదుకు ఆయన స్పందిస్తూ మరొక్కసారి లింక్ చేసి ఎరువులు విక్రయిస్తున్నట్లు తేలితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కామేశ్వరరావు, ఎఒ కిరణ్ కుమార్, ఎఇఒ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు ఎరువు కష్టాలు

ఎరువుల కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. తొలి విడత ఎరువులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కెంగువ గ్రామంలో గురువారం రైతు సేవా కేంద్రం వద్ద 80 సంవత్సరాలు వద్ధురాలు క్యూలైన్‌లో నిల్చొని ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోవడంతో అక్కడే ఉన్న రైతులు సపర్యలు చేశారు. 800 మంది రైతులు ఉన్న ఈ గ్రామానికి కేవలం 60 యూరియా బస్తాలు మాత్రమే కేటాయించడంతో తీవ్ర రద్దీ నెలకొంది. వాటి కోసం గంటల కొద్దీ లైన్‌లో నిల్చోడంతో వృద్ధురాలు సొమ్మసిల్లింది. తీరా చాలాసేపు లైన్‌లో ఉన్న తరువాత ఎరువులు అయిపోయాయని అధికారులు చెప్పడంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు.

25 శాతం సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యాహక్కు చట్టం కింద మూడోవిడత లో భాగంగా మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 251 మంది పేద విద్యార్థులకు ఒకటవ తరగతిలో ఉచిత సీట్లు కేటాయించనున్నట్లు ఎంఇఒ టి.లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రెండు విడతల్లో నివాసానికి 3 కి.మీ. పరిధి లో ఉన్న పాఠశాలలకు అవకాశం ఇచ్చామని, ఈ సారి 5 కి.మీ. పరిధిలో అవకాశం కల్పించినట్లు తెలిపారు. దీనిపై తల్లిదండ్రుల చర వాణిలకు సమాచారం వస్తుందన్నారు. ఈనెల 31 లోపు ధ్రువపత్రాలు సమర్పించాలన్నారు. కార్యాలయంవద్ద జాబితా ప్రదర్శిస్తామన్నారు.

ఎరువుల సరఫరాపై గట్టి నిఘా

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు

ప్రజాశక్తి-విజయనగరంకోట

రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల లభ్యత, నిల్వలు, పంపిణీపై తనిఖీలు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వఉత్తర్వుల మేరకు మండల స్థాయి ఎరువుల తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని జిల్లా వ్యవసాయాధికారి రామా రావు తెలిపారు. ఈ బృందంలో తహశీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి, సిఎస్‌డిటి ఉంటాని, ఈ బృందం గత ఐదు రోజులుగా ఎరువుల అవుట్‌లెట్లలో తనిఖీలు నిర్వహించి, ఎరువుల నియంత్రణ ఆదేశాల ఉల్లంఘనలు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బృందాలు ఈనెల 23 నుంచి ఇప్పటివరకు 202 ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశాయని తెలిపారు. తనిఖీలలో కొన్ని లోపాలు వెలుగు చూసిన దృష్ట్యా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కువ ధర వసూలు చేసిన సందర్భంలో షోకాజ్ నోటీసు జారీ చేయగా, ఒక లైసెన్స్ సస్పెండ్ చేశామని,ఒక కేసు 6ఎ సెక్షన్ కింద నమోదు చేశామని తెలిపారు. ఉత్పత్తులను తప్పుగా ట్యాగింగ్ చేసి విక్రయించిన నేపథ్యంలో ఒక షోకాజ్ నోటీసు జారీ చేసి, ఒక లైసెన్స్ సస్పెండ్ చేశామన్నారు. రూ. 23.43 లక్షల విలువగల 31.4 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేశామని, రూ. 2.47 లక్షల విలువగల 4.35 మెట్రిక్ టన్నుల ఎరువులు డిటైన్ చేసి, రాజాం మండలంలో ఒక పోలీసు కేసు కూడా పెట్టామని తెలిపారు. రైతులను మోసం చేసే ఎరువుల వ్యాపారులపై కటిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాకు 1650 మెట్రిక్ టన్నులు డిఎపి అందించామని తెలిపారు. మరొక రెండు రోజుల్లో జిల్లాకు యూరియా 1800 మెట్రిక్ టన్నులు చేరనున్నట్లు తెలిపారు.

చీపురుపల్లి పోలీసుస్టేషన్‌లో రికార్డులో పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఎస్‌పి

ప్రజాశక్తి - గరివిడి, చీపురుపల్లి

గరివిడి, చీపురుపల్లి పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ ప్రాంగణంను పరిశీలించి రికార్డులు, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం ప్రాంగ ణంలో పార్కింగ్ చేసి ఉన్న వాహనాలు గురించి ఎస్ఐలను అడిగి తెలుసుకొని వాటిని సంబంధిత వ్యక్తులకు త్వరగా అప్పగించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, కేసుల మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలు చాలా ముఖ్య భూమికను పోషిస్తు న్నాయని, పోలీసు స్టేషను పరిధిలో సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. గ్రామ సందర్శనలు చేస్తూ అవగాహన కార్య క్రమాలు చేపట్టాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి నియంత్రిం చాలన్నారు. పేకాట, కోడి పందాలను నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైన కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సంద ర్భనలో డిఎస్‌పి రాఘవులు, సిఐ శంకర్రావు, గరి విడి, చీపురుపల్లి ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పలు మండలాల్లో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్/గంట్యాడ

చోడవరం నుంచి వచ్చే విద్యుత్ సరఫరాలో132/ 33 కెవి లో శుక్రవారం మరమ్మత్తులు చేపడుతుండటంతో డెంకాడ, పూసపాటి రేగ, భోగాపురం మండలాల్లో ఉన్న రైతుల పంపు సెట్లుకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తుశాఖ రూరల్ ఇఇ సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులంతా సహకరించాలని కోరారు. **గంట్యాడ** మండలంలోని కొండతామరపల్లి, గంట్యాడ సబ్‌స్టేషన్ పరిధిలోని శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ పి.త్రినాధ్ తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు గంట్యాడ కొండతామర పల్లి సబ్ స్టేషన్‌లకు పవర్ సప్లై నిలిచిపోతుం దన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో మూడు గంటలు పాటు విద్యుత్తు నిలిపివేస్తామని తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఆ స్థలాన్ని పంచాయతీకి అప్పగించండి

బొబ్బిలి: మున్సిపల్ పాత డంపింగ్ యార్డు స్థలాన్ని జగన్నాధపురం పంచాయతీకి అప్పగించాలని సర్పంచ్ బొద్దల పద్మ, ఎంపిటిసి రౌతు తిరుపతి కోరారు. స్థలాన్ని అప్పగించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి, చైర్పర్సన్ రాంబార్కి శరత్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం జగన్నాధపురం పంచాయతీలోని సర్వే నెంబర్ 62-2లో 2.94 ఎకరాల స్థలాన్ని మున్సిపల్ డంపింగ్ యార్డుకు ఇచ్చారని, ఆ స్థలాన్ని వెనక్కి ఇచ్చి పంచాయతీకి అప్పగిస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. ఇల్లు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొద్దల సత్యనారాయణ ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

వంగర: ఈ నెల 29న తెలుగు భాష దినోత్సవం, ఆటల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనం గూర్చి, వ్యాసరచన, డిబేట్, స్కిప్పింగ్ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీలను ఎంఇఒ మీసాల కాన్నినాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా డిఎస్‌సి : కర్రోతు

డెంకాడ(భోగాపురం): కూటమి ప్రభుత్వం మెగా డిఎస్‌సిని పారదర్శకంగా చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని టిడిపి ఇంఛార్జి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్‌సి నిర్వహించిందన్నారు. ఏటా మెగా డిఎస్‌సి నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఇడబ్ల్యుఎస్, వికలాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డామన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి పోతల రాజప్పన్న, పార్లమెంట్ రెల్లిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరాము రెడ్డి, పార్లమెంట్ నాగవంశం సాధికార సమితి కన్వీనర్ మిరి పైడియ్య, నెల్లిమర్ల తెలుగుయువత అధ్యక్షుడు నల్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

84 మంది ఉద్యోగాలకు ఎంపిక

చీపురుపల్లి: స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 84 మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాకు 268 మంది నిరుద్యోగులు హాజరుకాగా వీరిలో 84 మందికి అవకాశం లభించింది. ఈ జాబ్ మేళకు 10 బహుళ జాతి కంపెనీలు హాజరై ఎంపికైన అభ్యర్థులను ఉద్యోగులుగా నియామక పత్రాలు అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు పదివేల రూపాయల నుండి 25వేల రూపాయల వరకు వేతనం అందజేయనున్నట్లు సంబంధిత కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ హాజరై మాట్లాడుతూ చదువుకున్న అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్మెంట్ అధికారి భాస్కర్, స్కిల్‌హబ్ ఆర్గనైజర్ రమణ పాల్గొన్నారు.

వాగు పరిశీలన

ప్రజాశక్తి కథనానికి స్పందన

శృంగవరపుకోట: స్కూలుకు వెళ్లాలంటే వాగు దాటాల్సిందేనని ప్రజాశక్తిలో ప్రచురణమైన కథనానికి జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందించి గ్రామానికి వెళ్లి పరిశీలించాలని స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావుకు ఆదేశించారు. దీంతో ఆయన బుధవారం మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ శివారు ప్రాంతమైన గాదిలోవ గ్రామానికి వెళ్లి వాగును పరిశీలించారు. వర్షాలు కురిసినప్పుడు వాగు ఉధృతంగా ప్రవహించి పిల్లలు వాగు దాటి స్కూలుకు వెళ్లలేని పరిస్థితి ఉందని, ఈ ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటం వల్ల అటవీ అనుమతులు తీసుకోవలసి ఉందని పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే వాగు దాటేందుకు ఇనుప స్తంభాలపై నడిచి వెళుతున్నారని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాగుపై కల్వర్టు నిర్మాణానికి నివేదిక పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మనోజ్, పీఆర్ జెఇ శ్రీనివాస్ అన్నారు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు గౌరీష్, శ్రీను రాజు, ముర్రా రాజు స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కంప్యూటర్లు వితరణ

వేపాడ: మండలంలోని ఎస్‌కెఆర్‌పురం, బల్లంకి, వల్లంపూడి పరిధిలో ఉన్న ఆరు ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఈస్ట్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కంప్యూటర్లను వితరణగా అందించింది. సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంఇఒ పి.బాలభాస్కర్‌రావు చేతుల మీదుగా వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకుల శ్రీనివాసరావు, అశోక్‌రాజు ఈస్ట్ ఇండియా కంపెనీ రంజిత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

బొబ్బిలి: విద్యుత్ షాక్‌తో యువకుడు దుర్మరణం చెందారు. ఎస్.ఐ రమేష్ వివరాలు మేరకు.. పట్టణంలోని యాతవీధికి చెందిన కొబ్బరిగొంప దాడిబాబు(25) కొబ్బరి బొండాలు వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇంటిలో గురువారం దాడిబాబు భార్య రాధ టేబుల్ ఫ్యాన్ వేసుకుని పడుకుని ఉండగా ఫ్యాన్ వైర్ కాలిన వాసన రావడంతో నిద్రలేచి చూసేసారికి భర్త దాడిబాబు విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలో ఉండడంతో ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు చెప్పడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

రామభద్రపురం: మండల పరిధిలోని చినమ్మతల్లిగుడి సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ ప్రసాదరావు కథనం ప్రకారం బొబ్బిలి మండలం పారాది గ్రామానికి చెందిన పువ్వల బాలాజీ (23) ద్విచక్ర వాహనంపై రామభద్రపురం వైపు వస్తుండగా విజయనగరం నుంచి పార్వతీపురం వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు విశాఖ జిల్లా తగరపువలస దివిస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి తండ్రి వెంకటరమణ, తల్లి లక్ష్మీ ఉన్నారు. తమను వృద్ధాప్యంలో ఆదుకుంటాడనే కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రుల రోధన మిన్నింటింది. వినాయక చవితిని పురస్కరించుకొని స్వగ్రామానికి వచ్చి ఈ విధంగా మృత్యువాత పడడంతో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి గురువారం బాడంగి సిహెచ్‌సిలో పోస్టు మార్ధం నిర్వహించారు.

వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

లక్కవరపుకోట: మండలంలోని లచ్చంపేట గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన యారపురెడ్డి మధు (23) లైంగిక దాడి చేసి గర్భవతిని చేయడం వల్ల మధుపై పోక్షో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నవీన్ పడాల్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదహారేళ్ల బాలిక రోజువారి గ్రామంలో గల శివాలయం వద్దకు కోలాటం ఆడటానికి వెళుతూ ఉండేది. అదే గ్రామానికి చెందిన యారపురెడ్డి మధు తనని ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి గ్రామ సమీపంలో గల మామిడి తోటలోకి తీసుకువెళ్లి లైంగిక దాడి చేశాడు. ఎప్పటిలాగే బాలికకు ప్రతినెల రుతుస్రావం జరగలేని కారణంగా మధు తెలుసుకొని విశాఖపట్నం మారికవలసలో ఉంటున్న తన అన్న వద్దకు బాలికను తీసుకువెళ్లి గాయత్రి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భం అని తేల్చి అక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు రిఫరల్ చేశారు. అక్కడ వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి గర్భవతి అని రుజువు కావడంతో పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. తన సిబ్బంది వెళ్లి విషయ సేకరణ చేసి తెలపగా సంబంధిత వ్యక్తిపై పోక్షో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో ఏడు గొర్రెలు మృతి

వంగర: వీధి కుక్కల దాడిలో ఏడు గొర్రెల మృతి చెందిన ఘటన మండలంలోని బుధవారం చోటు చేసుకుంది. తలగాం గ్రామానికి చెందిన పడాల రాము తన కల్లంలో గొర్రెలను ఉంచి తన పనిపై ఇంటికి వెళ్లారు. ఇంతలో వీధి కుక్కలు మూకమ్మడిగా దాడి చేయడంతో ఏడు గొర్రెలు మృతి చెందాయి. దీంతో బాధితుడు పడాల రాము కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ విషయాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బందికి తెలియజేశామన్నారు. వీధి కుక్కలు గ్రామాలలో అధికంగా ఉండటంతో జంతువులు పైన మనుషులు పైన దాడి చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలు దాడులు చేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆటో కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి- వేపాడ

తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఆటో కార్మికులు గురువారం మండలంలోని బొద్దాం కూడలిలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చల్లా జగన్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ఆటో కార్మికులు రోజురోజుకూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పోషించుకోలేని ఆటో కార్మికులు ఆత్మహత్యలు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. డిగ్రీలు ఐటీఐలు చదివి, ఉద్యోగం రాకపోవడంతో ఒకవైపు జీవనోపాధి మరోవైపు ప్రయాణకులకు సేవ చేసే అవకాశం ఉంటుందని సొంత డబ్బులతో ఆటోలు కొనుక్కొని జీవనం సాగిస్తున్న కార్మికులపై ఉచిత బస్సు రూపంలో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చలుమూరు శ్యామ్, మిడతాన పరదేశి నాయుడు, పరవాడ త్రినాథ్, రాచర్ల రామారావు, ఈర్ల ఈశ్వరరావు, మన్యాల బాలరాజు, నాని, రసూల్, పాత బోయిన శివ, వెంకట్రావు, అచ్యుతరావు, దారప్ప, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపు కోట: సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని బొడ్డవర స్టాండ్ ఆటో కార్మికులు గురువారం భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికుల దుస్థితి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తమపై భార్య, పిల్లలు, తల్లిదండ్రులు ఆధారపడి ఉన్నారని ఇప్పుడు ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఫైనాన్స్ పై తీసుకొచ్చిన వెహికల్స్‌కి ప్రతి నెల డ్యూ కట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జి. సన్యాసిరావు, సెక్రెటరీ సత్తిబాబు, వెంకట్రావు, చిన్న, కె.రాము తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: ఉచిత బస్సులు వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆటో కార్మికులు ఆందోళన చేపట్టారు. గురువారం బొండపల్లి గ్రామంలో దాదాపు 100 మంది ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటో కార్మికులందరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

తెర్లాం: నిరసన తెలుపుతున్న ఆటో కార్మికులు

తెర్లాం: స్థానిక పాత ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ఆటో డ్రైవర్లు గురువారం ర్యాలీ నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రవేశపెట్టినప్పటి నుంచి తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటో స్టాండ్‌లో పడిగాపులు కాసుకొని ఉన్నప్పటికీ కిరాయిలు లేక కుటుంబాలతో పస్తులు ఉంటున్నామని ఆవేదన చెందారు. తమ బాధలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళటానికి ర్యాలీగా వచ్చి డిప్యూటీ తహశీల్దార్ జి.సత్యనారాయణకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్ గోపాలం, ఆటో వర్కర్స్ యూనియన్ల ప్రెసిడెంట్లు చింత మహేష్, పిల్ల తిరుపతిరావు, నాగళ్ళ అప్పలనాయుడు, మ్రాపు గణపతి రావు, చేపేనా శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం తోపులాట

వేపాడ: మండలంలోని జాకేరులో రైతులు తమకు సక్రమంగా ఎరువులను అందించడం లేదని సిబ్బందితో సచివాయం వద్ద వివాదానికి దిగారు. ఈ నేపథ్యంలో రైతులు ఒకరిని ఒకరు తోసుకోవడంతో ఉధృతంగా మారింది. రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందింకపోవడంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని రైతులు మండిపడ్డారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

విజయనగరంటౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ కంప్యూటర్ ల్యాబ్ ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝూన్సీ గురువారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ల్యాబ్‌లను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త టెక్నాలజీ నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.రామమూర్తి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రాధ, డీన్ డాక్టర్ ప్రసున్నా తదితరులు పాల్గొన్నారు.

వర్షం వచ్చే.. కష్టం తెచ్చే..

ప్రజాశక్తి- డెంకాడ

వాయుగుండం కారణంగా మండలంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు పడ్డాయి. దీంతో మండలంలోని పెద్ద తాడివాడ నుంచి గుండాలపేట వెళ్లే రహదారిలో రోడ్డును ఆనుకుని భారీ గుంత ఏర్పడింది. దీంతో రోడ్డు ఎప్పుడు కొట్టుకుపోతుందోనని భయాందోళన చెందుతున్నారు. ఆ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే మలుపు వద్ద రోడ్డును ఆనుకుని పెద్ద గుంత పడటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డు గుండా మండల కేంద్రంలో ఉన్న కార్యాలయాలకు రావడానికి సుమారు 15 గ్రామాల ప్రజలు వస్తుంటారు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఈ గుంతలో పడిపోయే ప్రమాదం ఉందని రోడ్డును ఆనకుని ఉన్న గుంతను పూడ్చాలని వాహందారులు కోరుతున్నారు.

డెంకా డ: కోతకు గురైన రోడ్డు

పంటల ముంపు పరిశీలన

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలో మోదవలస, సింగవరం గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.నాగభూషణరావు, ఎఒ టి. సంగీత గురువారం పరిశీలించారు. మోదవలసలో వరి పంట 15.25 ఎకరాలు, సింగవరంలో 14.75 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైందని తెలిపారు. ఈ నివేదికను పై అధికారులకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.రామకోటి, గ్రామ వ్యవసాయ సహాయకులు నికిత, జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు

వేపాడ: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు చెరువులు నిండిపోయాయి చప్టాలు పొంగుపొర్లుతున్నాయి. నీటి ప్రవాహంతో వాగులు కూడా పొంగిపొర్లడం వల్ల చెరువులు జలకళతో నిండిపోయాయి. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగా రావడంతో ఖరీఫ్ వరి పంటకు అనుకూలంగా మారిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మారిక రోడ్డుకు అడ్డంగా పడిన బండరాళ్లు

రక్షిత మంచినీటి బోరు చుట్టూ జలమయం

మండలంలోని నీలకంఠరాజపురం సచివాలయం రహదారి వర్షపు నీటితో జలమయమైంది. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షం కారణంగా నీరు నిల్వ ఉండటంతో రహదారి బురదమయమైంది. ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిసారీ వర్షం పడితే ఇదే పరిస్థితి ఎదురవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజలు మరింత ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్షిత మంచినీటి బోరు చుట్టూ జలమయం కావడంతో నీటిని పట్టుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నామన్నారు. నీటిలో మురుగు కలిసిపోవడం వల్ల రోగాలు బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వేపాడ : నీలకంఠరాజపురంలోకి వచ్చిన వరద నీరు

బండరాళ్లతో ఆటంకం

మండలంలోని కరకవలస పంచాయతీ పరిధిలో గల మారిక గిరిజన గ్రామానికి వేసిన రోడ్డు పై కొండ చరియలు విరిగిపడంతో రోడ్డుపైకి బండరాళ్లు పడ్డాయి. దీంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించేందుకు భయపడుతున్నారు. రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద బండరాళ్లు పడటంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. బండరాళ్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వినియోగదారులకు ఉత్తమ సేవలు

విద్యుత్ శాఖ ఎస్ఇ లక్ష్మణరావు

ప్రజాశక్తి- తెర్లాం

విద్యుత్తు వినియోగాదారులకు ఎలక్ట్రికల్ అధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలందించాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఇ ఎం. లక్ష్మణరావు సూచించారు. స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో గురువారం 'విద్యుత్ వినియోగదారులతో మేము' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18వేల మంది కన్స్యూమర్స్ ఉన్నారని వారికి ఏ విధమైన విద్యుత్తు అంతరాయం రాకున్నా సర్వీస్ అందించాలని కోరారు. వినియోగదారులకు ఎల్లవేళలా ప్రజా సేవకులుగా కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండలంలో అనేక సమస్యలను రూ.1.19 కోట్లతో పరిష్కరించామన్నారు. మండలంలో లోఓల్టేజీతో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి పెరుమాలి గ్రామంలో కొత్తగా నాలుగు కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ ప్రపోజల్ పెట్టామని చెప్పారు. కరెంటుకు సంబంధించి ఏ సమస్య ఉన్నా 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి సమస్యను రిజిస్ట్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యగర్ పథకం ద్వారా ఎస్‌సి, ఎస్‌టిలకు రుసుం లేకుండా ఫ్రీ కనెక్షన్ పూర్తి సబ్సిడీతో ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో పీఎం సూర్యగర్ పథకం కింద పదివేల కనెక్షన్లు చేయాలని సిఎం ఆదేశించారాన్నరు. నందిగాం, కుసుమూరు గ్రామాల్లో మోటార్ బోర్లు ఎక్కువగా ఉన్నాయని, వాటికి కరెంట్ లేకపోయినా, ఏ విధమైన సమస్య వచ్చినా లైన్మెన్ లేడని రైతులు అతని దృష్టికి తీసుకొచ్చారు. తెర్లాంలో వీధిలైన్లు సమస్య ఉందని ఆ గ్రామ పిఎసిఎస్ చైర్మన్ ఎన్ వెంకటేశ్వరరావు తెలిపారు. వెంటనే స్పందిస్తూ వారం రోజుల్లో ఆ సమస్యను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఇ బి.రఘు, ఏడి ఉదయభానునాయుడు, మండల ఎఇ టి.శ్రీనివాసరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ భోగి సూరి, మండలంలోని లైన్‌మ్యాన్‌లు, షిఫ్ట్ ఆపరేటర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

విఎఓ జ్యోత్స్నపై విచారణ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని సంకిలి వ్యవసాయ అసిస్టెంట్ జోత్స్నపై ఎఒ శ్రీనివాసరావు గురువారం విచారణ చేపట్టారు. యూరియా కోసం రైతులు పాట్లు అనే కథనం ప్రజాశక్తిలో ప్రచురించడంతోపాటు కథనంలో ఉన్న అదనంగా 20 రూపాయలు వసూళ్లు, యూరియా బస్తాలు ఏమైనట్లు అనే వాటిపై జేడి ఏడితో మాట్లాడారు. దీంతో వ్యవసాయ మండల అధికారి శ్రీనివాసరావును విచారణ అధికారిగా నియమించారు. స్థానిక రైతులను పిలిపించి విచారణ చేపట్టారు. ఇండెంట్ ప్రకారం 200 యూరియా బస్తాలు రావడంతో ఎక్కువమంది రైతులు ఒకేసారి రావడం పంపిణీ కాలేదని వివరించారు. ప్రభుత్వ రాయితీ యూరియా బస్తా ధర 270 రూపాయలు కాగా, 290 రూపాయలు తీసుకోవడం పట్ల విచారణ చేపట్టారు. ఒక్కొక్క యూరియా బస్తాకు అదనంగా 20 రూపాయలు తీసుకోవటంపై ఆరా తీశారు. దీంతో స్థానిక రైతులు కృష్ణారావు, రమణ, జనార్ధన రావు మాట్లాడుతూ గోదాం లేనందున యూరియా బస్తాలు దించేందుకు, కూలీలకు ఇచ్చేందుకు, లారీ బురదలో కూరికిపోవడంతో అదనంగా బస్తాకు 20 రూపాయలు వసూలు చేసి ఇవ్వాలని వ్యవసాయ అసిస్టెంట్ జ్యోత్స్న చెప్పినట్లు రైతులు విచారణ అధికారికి వివరించారు. పూర్తిస్థాయిలో నివేదిక తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎఒ తెలిపారు.

జ్యోత్స్నను విచారిస్తున్న అధికారులు

డిజెలు పెడితే చర్యలు

రామభద్రపురం: వినాయక నిమజ్జనంలో డిజెలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాద రావు హెచ్చరించారు. మండలంలోని ఆరిక తోట, నర్సాపురం, దుప్పలపూడి గ్రామాల్లో వినాయక మండపాలను గురువారం సందర్శించి కమిటీ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యంగా నిమజ్జనంలో పెద్ద శబ్దాలు వచ్చేలా డిజెలు పెట్టరాదని ఆదేశించారు. మద్యం తాగి యువకులు నృత్యాలు చేసినా, చిన్నారులను నిమజ్జన ంలోకి అనుమతించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, ప్రదర్శనలు నిర్వహించరాదని ఎటువంటి అపశృతులు జరిగినా నిర్వాహకులదే బాధ్యతని తేల్చి చెప్పారు.

రైతులకు యూరియా అందించాలి

చీపురుపల్లి: వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో రైతులు అందరికీ అవసరమైన యూరియాని అందుబాటులో ఉంచాలని వైసిపి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ అధికారులను కోరారు. గురువారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయానికి రైతులతో కలిసి వెళ్లి వ్యవసాయ శాఖ ఏడి, ఏవోలతో రైతులకు అందించాల్సిన యూరియాపై చర్చించారు. ఈ ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి సరిపడినంత యూరియా సరఫరా చేయకపోవడం వల్ల రైతులంతా ఇబ్బందులు గురవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్

ప్రజాశక్తి - కొత్తవలస

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయీ బ్రాహ్మణుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని సిఎం చంద్రబాబు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందించనున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కొత్తవలస జంక్షన్‌లో ఉన్న ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించిందని, జీవనోపాధిలో భాగంగా సెలూన్ షాపులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించనున్నారని తెలిపారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, పిఎసిఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, టిడిపి మండల అధ్యక్షులు గొరపల్లి రాము, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారాంపాత్రుడు (నవీన్), నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వడ్డాది శంకర్రావు, ఉపాధ్యక్షులు ఆర్‌విఐ జి ప్రసాద్, కార్యదర్శి మల్లువలస సత్తిబాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువులను బ్లాకులో అమ్మితే చర్యలు

ప్రజాశక్తి - బొబ్బిలి

ఎరువులను బ్లాకులో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఎం.శ్రీను, మండల వ్యవసాయ అధికారి మజ్జి శ్యామసుందర్, ఎస్ఐ రమేష్ అన్నారు. పట్టణంలోని ఎరువుల దుకాణాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా ఎరువులు అందించాలన్నారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను అమ్మాలని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోటను విజయనగరం జిల్లాలోనే ఉంచాలి : లోక్‌సత్తా

ప్రజాశక్తి కంటోన్మెంట్

విజయనగరం జిల్లాలో అంతర్భాగంగా ఉంటూ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉండే ఎస్.కోట నియోజకవర్గాన్ని విజయనగరంజిల్లాలోనే కొనసాగించాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలో కలపాలని ఎమ్‌పి భరత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడాన్ని ఖండించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ రాజకీయ అవసరాల కోసం విజయనగరం జిల్లాలో కీలకమైన ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపడాన్ని మెజార్టీ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం, ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని చెప్పడం సరికాదని అన్నారు. ఎస్.కోట, ఉత్తరాపల్లి నియోజక వర్గాల నుంచి మహామహులు ప్రకాశం పంతులు, వారాడ నారాయణ మూర్తి, కోళ్ల అప్పలనాయుడు, కె.వి.ఆర్.ఎస్.పద్మనాభ రాజు లాంటి వారు రాజకీయాల్లో ఉండే వారని, ఎస్.కోట నియోజకవర్గ ప్రజల అవసరాలు తీర్చేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్.డి.ఓ కార్యాలయం విజయనగరంలో చాలా దగ్గరగా ఉందని, అటువంటి సౌకర్యాలు వదులుకొని ప్రజలు విశాఖపట్నం వెళ్లలేని పరిస్థితి తీసుకు రావద్దని టిడిపి నాయకులను కోరారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - లక్కవరపుకోట

మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన దళితులకు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి అప్పారావు డిమాండ్ చేశారు. ఆ గ్రామ దళితులతో కలిసి ఆయన గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 ఏళ్ళు గడుస్తున్నా దళితులకు ఇప్పటివరకు అంత్యక్రియలు నిర్వహించుకోవడానికి శ్మశాన వాటిక లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల కాలంలో గాడి లక్ష్మి అనే ఒక దళిత మహిళ కాలం చెల్లితే గ్రామ సమీపంలో గల ఒక చెరువులో అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి చెందిన దళితులకు శ్మశాన వాటిక స్థలం కేటాయించి సీసీ రోడ్డు, చుట్టు పక్కల ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి శ్మశాన వాటిక స్థలం కేటాయించాలని డిమాండ్ చేసి వినతి పత్రాన్ని అందించారు. స్పందించకపోతే ఈ సారి ఎవరు చనిపోయినా తహశీల్దార్ ప్రాంగణంలో పూడ్చిపెట్టి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి దళితవాసులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

విజయనగరం టౌన్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం 42వ డివిజన్ కామాక్షినగర్ లో పారిశుధ్య కార్మికులకు జనసేన సేవాదళ్, జిల్లా చిరంజీవి యువత సంయుక్త ఆధ్వర్యంలో సన్మానం చేశారు. సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సంఘుసేవకులు, సింహగిరి విద్యాసంస్థల చైర్మన్ సింహగిరి పట్నాయక్ మాట్లాడుతూ పారిశుధ్యకార్మికులు తమ ఆరోగ్యాల కోసం చూడకుండా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అందిస్తున్నసేవలు అరికట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), పతివాడ శ్రీనివాస్, యాగాటి రాజు, రామారావు, నాయుడు, వాకర్స్‌క్లబ్ పెద్దలు తాడ్డి ఆదినారాయణ, కోట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు చర్యలు

విజయనగరం టౌన్ : శివారు ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ అప్పలరాజు అన్నారు. గురువారం కెఎల్‌పురం ప్రాంతంలో కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషికుమారి, ఇతర సిబ్బందితో ఆయన పర్యటించారు. కాలువలు, తాగునీటి సౌకర్యం ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. డివిజన్లో ఇప్పటికీ పన్ను పరిధిలోకి రాని ఆస్తి వివరాలను ఆరా తీశారు. తక్షణమే పన్ను విధింపు ప్రక్రియకు నివేదిక తయారు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. డివిజన్ అభివద్ధి కోసం మంజూరు చేసిన 20 లక్షల రూపాయలతో వివిధ అభివద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

పలు సర్వేలు పరిశీలన

ప్రజాశక్తి- నెల్లిమర్ల

మండలంలో జరుగుతున్న పలు సర్వేలను డివిజనల్ పంచాయతీ అధికారి శిరీష రాణి గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా సీతారామునిపేట గ్రామంలో జరుగుతున్న గ్రామ కంఠం భూముల సర్వే, స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. సర్వే టీమ్‌లో చేస్తున్న సర్వేను మ్యాపులతో పరిశీలించి సర్వే సక్రమంగా క్రమ పద్ధతిలో జరగడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శంకర్ జగన్నాథ్, పంచాయతీ కార్యదర్శి బంగారురాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లెండిలో అంతర్గత హ్యాక్‌థాన్

ప్రజాశక్తి- డెంకాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి లెండి ఇంజనీరింగ్ కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ 2025 సమన్వయంతో గురువారం అంతర్గత హ్యాకథాన్ నిర్వహించింది. ఈ హ్యాకథాన్‌లో సంస్థలో చదువుతున్న విద్యార్థులు తమదైన శైలిలో టెక్నాలజీను ఉపయోగించి ఏ రకంగా అభివృద్ధి సాధించవచ్చునో వివరించారు. మొత్తం 60 బ్యాచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఇక్కడ విద్యార్థులు తమ ఉత్తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అంజి రెడ్డి, డీన్ ఐఐసి డాక్టర్ వసంత్ కె.వై. ఐఐసి సెల్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం ABC - CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకుకు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

Sl. No	Applicant Name & Present Address	Description of the Mortgaged Property
1	Smt SUSARLA VENKATA LAKSHMI, Gl.No :50907, W/O S BHASKARA RAO Cell:7732076789/9346424140/9949781456	The property which is an extent of 100 Sq.yards of house site along with RCC roofed ground and first floor residential building therein, in R.S.No:10(P), Door No:4-5-3,Ward No:4, Assesment No:1093007014 Situated at santapeta, Kotha Agraharam Road, Vizianagaram -530002. Value: Rs.47.60 Lakhs.
VIZIANAGARAM Date: 28.08.2025		Branch Manager **M V N MURTY** **Cell: 9281029462/8555833588**